

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

తాళ్ళరేవు, సింహగర్జన ప్రతినిధి (ఎలిపే నాగేశ్వరరావు), ఫిబ్రవరి 16 : తాళ్ళరేవులో ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు కృషితో వివిధ ప్రాంతాల్లో సిమ్మెంట్ రోడ్ మరియు డ్రైన్ లు వేయునిమిత్తం ఉపాధిహమీ నిధులు కోటి నలభై రెండు లక్షలు మంజూరు చేశారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి) గ్రామస్తులుకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సాగర్, రెడ్డిబాబు, గంగ సూర్యన్నారాయణ, వాడ్రేవు వీరబాబు, జక్కల ప్రసాద్, వినోద్, దుర్గా ప్రసాద్, వాశంశెట్టి శ్రీనివాస్, చక్రవర్తి, చిట్టి బాబు, నాగేశ్వరావు సూరిబాబు, సత్తిబాబు, విజయ్, సతీష్ రాజు, సాయిరాజు, కుమార్, కరిమెళస్వామి, తాతీలు, తదితరులు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ ఆఫ్ రేపల్లె ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురు ప్రముఖులకు ఘన సత్కారం

రేపల్లె

రేపల్లె రోటరీ క్లబ్ ఆఫ్ రూరల్ వారి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని సీతారామ యోగిని శ్రీమతి పాలాటి రాజ్యలక్ష్మి వార్ల కళ్యాణ మండపము నందు రోటరీ క్లబ్ గవర్నర్ డాక్టర్ ఎస్ రాంప్రసాద్ అధికారిక పర్యటనలో భాగంగా జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురు ప్రముఖులకు రోటరీ వోకేషనల్ అవార్డులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా నగరం మండలం సజ్జవారిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు లిమ్కా అవార్డు గ్రహీత వల్లభనేని సత్యసాయి బాబును రేపల్లె ప్రభుత్వ వైద్యశాల లో హెడ్ నర్సుగా పనిచేస్తున్న తడవర్తి ఝాన్సీ లక్ష్మి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఆర్ విజయ సారథి దేవాలయ శాఖ కార్యనిర్వహణ




అధికారి దీవి వెంకట అప్పలాచార్యులు ఇంటిలిజెన్స్ డిపార్ట్మెంట్ కొల్లిపర వాలే శ్వరరావు జిల్లా టీచర్స్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎం వెంకట బాలసుబ్రమణ్యం రుషి కుటీర్ ఆశ్రమ నిర్వాహకులు బి దుర్గావతి లను ఘనంగా మెమొంటోలు శాలువాలు పూలమాలతో సత్కరించి అభినందించారు వారి వారి రంగాల్లో చేస్తున్న విశిష్ట సేవలను రోటరీ క్లబ్ గవర్నర్ రాంప్రసాద్ ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఈదర పూర్ణచంద్ డిస్టిక్ రీజినల్ చైర్మన్ ఎం ఎం సక్సేన రోటరీ క్లబ్ అధ్యక్షులు శేషాచల శ్రీనివాసరావు కార్యదర్శి టి రామకృష్ణ కోశాధికారి సాయేశ్వరరావు క్లబ్ ప్రతినిధులు జి బాబురావు వై బుచ్చిరావు ఎం రామచంద్ర రావు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు



# సియం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

తాళ్ళరేవు, సింహగర్జన ప్రతినిధి (ఎలిపే నాగేశ్వరరావు), ఫిబ్రవరి 16 : పటవల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలుకి శంకుస్థాపన నిమిత్తం విచ్చేసిన ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యుడు మరియు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు కోటి యాభై లక్షల రూపాయలుతో ఆర్&బి రోడ్ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. అనంతరం పటవల గ్రామానికి చెందిన మేడిశెట్టి గోపాలకృష్ణకు రూ.50 వేలు చెక్ ను ఎమ్మెల్యే స్వయంగా ఇంటికి వెళ్లి కృష్ణ యోగ క్షేమాలు తెలుసుకుని అనంతరం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి), మేకల కృష్ణ, వెలుగుబంటి గోవిందరావు, వాశంశెట్టి గోవిందు, దంగేటి అప్పన్న, భజన సత్తిబాబు, కాశి, బీర మాలయ్య, వాడ్రేవు వీరబాబు, చినబాబు, అత్తిలి బాబురావు, బోనం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. తాళ్ళరేవు మండలంలో మూడు చెక్కులకుగాను లక్షా యాభై ఐదు వేల రూపాయలు పంపిణీ చేశారు.






# కెవైసి, బ్యాంకింగ్ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం

పూసపాటిరేగ, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 16 : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో కెవైసిపై పూసపాటిరేగ మండలం చింతపల్లి గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం పూసపాటిరేగ కౌన్సిలర్స్ రాజారావు, అంజనీగీత, సాయి పాల్గొని ప్రజలకు కెవైసి అవసరం, దాని ద్వారా బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాలను సక్రమంగా నిర్వహించుకోవాలని, ఆధార్, పాన్ వంటి పత్రాలు నవీకరించుకోవడం ద్వారా లావాదేవీలు సురక్షితంగా ఉంటాయని సూచించారు. అలానే బ్యాంకింగ్ సేవల వినియోగం, డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్తలు, సైబర్ మోసాల నుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద కాల్స్ లేదా లింక్స్‌కు స్పందించకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంకింగ్ భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఎస్ టి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజనేయులు, మేనేజర్ అశోక్‌ల పర్యవేక్షణలో జరిగింది.

# దుళ్ళ రోడ్డుకు రూ.3.50 కోట్లతో రహదారి పనులకు శ్రీకారం - ఎమ్మెల్యే వేగుళ్ళ

మండపేట, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 16 : రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేటఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. సోమవారం అన్న క్యాంటీన్ వద్ద మండపేట దుళ్ళ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేగుళ్ళ, మున్సిపల్ చైర్మన్ రాణి శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందులో భాగంగా శాస్కి



నిధులు ద్వారా మండపేట దుళ్ళ రహదారి నిర్మాణ పనులకు రూ.3.50 కోట్లు కూటమి ప్రభుత్వం శాంక్షన్ చేసిందని తెలిపారు. ఈ రోడ్డు 10 మీటర్ల వెడల్పుతో సిమెంట్ రోడ్డుగా నిర్మాణం చేయడం జరుగుతుందని ఈ సంధర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆర్&బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




